[illegible]

సీమంతము

విషయసూచిక

—:౦:—

శుద్ధపత్రిక.

—o—

[illegible] - [illegible] - [illegible] -

[illegible]

ఆశౌచనిర్ణయదర్పణమ్.

శ్లో॥ కర్మ స్వనధికారిత్వ మస్పృశ్యత్వంచ దేహినాం।
యతః పాపాత్ప్రభవతి తదాశౌచ మితీర్యతే।

ఆధునికః—యద్వా-విహితకర్మానధికారప్రయోజక దృష్టవిశేషః ఆశౌచ
మితి వ్యవస్థార్ణవసేతు బంధకారః॥

తా॥ మనుష్యులకు వైదికాదికర్మములు సాధింప నర్హత లేకుండుటయు, మనుష్యులను ముట్టఁ గూడకుండుటయు, నేపాపములవలనఁ గలుగునో యదియే యాశౌచ మనఁబడును.

ఆశౌచప్రమాణమ్

శ్లో॥ జాతౌ విప్రో దశాహేన ద్వాదశాహేన భూమిపః।
వైశ్యః పంచదశాహేన శూద్రో మాసేన శుద్ధ్యతి।

కించ-షడశీతౌ-

శ్లో॥ బ్రాహ్మణక్షత్రవిట్శూద్ర వర్ణానాం పూర్ణసూతకమ్।
దశాహం ద్వాదశాహంచ పక్షమాసా వితిక్రమాత్॥

తా॥ బ్రాహ్మణులకుఁ బదిదినములు, క్షత్రియులకు పండ్రెండుదినములు, వైశ్యులకు పదునైదు దినములు, శూద్రులకు ముప్పది దినములును పూర్ణాశౌచము.

యాజ్ఞవల్క్యస్మృతిలో—

శ్లో॥ త్రింశద్దినాని శూద్రస్య తదర్థంన్యాయవర్తినః॥

అనఁగా పంచయజ్ఞాదికర్మలు చేయుచున్న శూద్రులకుఁ బదునైదుదినములు పూర్ణాశౌచమని యభిప్రాయము.

రజస్వలాశౌచమ్

శ్లో॥ ప్రథమేఽహని చండాలీ ద్వితీయే పతితా స్మృతా ।
తృతీయే రజకీ ప్రోక్తా చతుర్థే శూద్రికా భవేత్ ।
పంచమేఽహని శుద్ధాస్యా ద్దైవపిత్ర్యాది కర్మసు ।
చతుర్థేఽహని భర్తుస్స్యా చ్ఛుద్ధా సంభోగకర్మణి॥

తా॥ రజస్వలయైన స్త్రీ మొదటి దినమునందు చండాలిని, రెండవదినమునందు పతితురాలని మూఁడవదినమునందు చాకలిదానితో సమానంబని నాలుగవదినమునందు శూద్రస్త్రీతో సమానురాలని చెప్పఁబడినది. ఐదవదినమునందు దేవపిత్ర్యకార్యముల విషయమై పరిశుద్ధురాలగును. నాలుగవదినమందున భర్తృసంభోగకర్మకు శుచిస్నాతురాలని తాత్పర్యము.

శ్లో॥ రజస్వలా యదిస్నాతా పునరేవరజస్వలా । అష్టాదశదినా దర్వా గశుచిత్వం న విద్యతే॥

తా॥ రజస్వలయైన స్త్రీ స్నానముచేసి శుచియై తిరిగి పదునెనిమిది దినంబుల లోఁగా రజస్వలయగునేని అదిస్నానమున స్నానముచేఁ బవిత్రయగును; కాని యపవిత్రురాలు గాదని తాత్పర్యము.

కించ:— నిర్ణయసింధుధావశ్లోకస్మృతిః॥

శ్లో॥ రజోదర్శన మారభ్య త్ర్యహ మాశౌచ మీరితమ్ ।
ఆసప్తదశ పర్యంతం స్నానమష్టాదశే త్ర్యహః॥
ఊనవింశే ద్వ్యహం స్త్రీణా ముపర్యష్టాత్త్ర్యహం స్మృతం ।
రజస్వలా చతుర్థేహ్ని స్నానాచ్ఛుద్ధి మవాప్నుయాత్॥

తా॥ స్త్రీకి రజోదర్శనమైన దినము మొదలుకొని ఆశౌచము ౩ దినములు, రజోదర్శనమైనదినము మొదలుకొని ౧౭ దినములలోపునఁ దిరిగి రజోదర్శన మయ్యె

లేని స్నానము; పదునొకొండవ దినమున రజోదర్శన మయ్యెనేని ౧ దినము; ౧౨-వ దినంబున రజోదర్శన మయ్యెనేని ౨ దినములు; అపైని దినంబున రజోదర్శన మయ్యెనేని మూఁడుదినములు. ఇది ఆంధ్రాచారము.

అయిననాటికి రజోదర్శన మైనదినము మొదలు ఆశౌచము మూఁడుదినములు; రజోదర్శనమైనది మొదలుకొని పంద్రెండు దినములలోఁ దినంబున రజోదర్శన మయ్యెనేని స్నానముచే శుద్ధియగును; పదునెనిమిది దినములకు పైన ఆశౌచము మూఁడు దినములు. ఇది ద్రావిడాచారము.

ఆశౌచదినసన్నిర్ణయః

కాశ్యపః-శ్లో॥ రాత్రౌ భాగత్రయం కృత్వాద్యౌ భాగౌ పూర్వవాసరే।
ఉత్తరార్ధం పరదిన మృతౌతు మృతసూతకయోః॥

తా॥ రాత్రియందు రజోదర్శనము, జాతము, మృతము సంభవించినప్పుడల ఆ రాత్రికాలము మూఁడువంతులు చేసి మొదటిరెండు వంతుల కాలములోను రజోదర్శనాదులు సంభవించినయెడల పూర్వదినము, మూఁడవవంతులో సంభవించినయెడల పరదినము గ్రాహ్యము.

జాతాశౌచప్రకరణమ్.

ధర్మప్రవృత్తౌ-శ్లో॥ జాతకం మృతకం చేతి ద్వివిధం సూతకం స్మృతమ్।
స్రావః పాతః ప్రసూతిశ్చ త్రైవిధ్యం జాతకస్యతు॥

తా॥ జాతమనియు, మృతమనియు, ఆశౌచము రెండువిధములు; అందు జాతాశౌచము స్రావమనియు, పాతమనియు, ప్రసవమనియు, మూఁడువిధములు.

అత్రాదౌ స్రావపాతవ్యవస్థానిర్ణయః

పరాశరః-శ్లో॥ ఆ చతుర్థాద్భవేత్ స్రావః పాతః పంచమషష్ఠయోః।
అత ఊర్ధ్వం ప్రసూతిస్స్యాద్దశాహం సూతకం భవేత్॥

తా॥ గర్భధారణమైనది మొదలుకొని నాలుగు మాసములలోఁగా గర్భము జారెనేని అది స్రావమనియు, ఐదారవ మాసములయందు గర్భస్థపిండము పడిపోయినచో (చెడిపోయినచో) అది పాతమనియు, ఏడవమాసము మొదలుకొని ప్రసూతి

కలుగు ప్రసవమునియందు ప్రసవమునందు దగ్గిర బడినవారు లాశౌచములేనియు కొందరు కలరు.

స్రావాశౌచనిర్ణయః

హారీతః-శ్లో॥ త్రిషు మాసేషు గర్భస్య స్రావే మాతు స్త్రిరాత్రకం।
చతుర్థేతు చతూరాత్రం మునిభి స్సముదీరితమ్॥

తా॥ మూడవమాస గర్భస్రావమందు బ్రాహ్మణస్త్రీకి మూడుదినములును, నాలుగవమాస గర్భస్రావమందు నాలుగువర్ణస్త్రీలకును నాలుగుదినము లాశౌచము.

అత్ర విశేషః

మరీచిః-శ్లో॥ గర్భస్రుత్యాం యథా మాస మచిరేతూత్తమే త్ర్యహాం।
రాజన్యేతు చతూరాత్రం వైశ్యే పంచాహ మేవచ।
అష్టాహేనతు శూద్రస్య శుద్ధి రేషా ప్రకీర్తితా॥

తా॥ మూడవమాస గర్భస్రావమందు బ్రాహ్మణాది చతుర్వర్ణ స్త్రీలకును క్రమముగా ౩-౪-౫-౮ దినములును, నాలుగవమాస గర్భస్రావమందు చతుర్వర్ణ స్త్రీలకు ౪ దినము లాశౌచము.

పిత్రాదివిషయేనియమః

శ్లో॥ స్రావే నైవ పితు స్స్నానం సపిండానాం నవిద్యతే ఇతి॥

తా॥ మూడవమాసగర్భస్రావమందు దండ్రికిని సోదరభ్రాతలకును స్నానముచే శుద్ధియనియు, జ్ఞాతులకు స్నానము నిమిత్తము లేదని యభిప్రాయము.

వృద్ధవిష్ణుః-శ్లో॥ త్రిరాత్రం స్రావ మాశౌచం మాతు రేవ విధీయతే।
పిత్రాదీనాం సపిండానాం సద్య శ్శుద్ధి ర్జలాప్లుతాం ఇతి॥

తా॥ నాల్గవమాసమందలి స్రావమందు తండ్రికిని సోదరభ్రాతలకును జ్ఞాతులకును స్నానముచే శుద్ధి యగును.

చతుర్థమాసె ఉపత్యాదిస్రావే జనస్యవిశేష మాహ.

వృద్ధవశిష్ఠః—

సూ॥ గర్భస్రావే మాసతుల్యా రాత్రయ స్త్రీణాం స్నానమాత్ర
మేవ పురుష స్యాపత్యాదిస్రావే త్రిరాత్ర మితి.

తా॥ గర్భస్రావమందు యెన్నినెలలో అన్నిరాత్రులును తండ్రికి మూఁడు దినము లాశౌచము.

అథ పాతాశౌచనిర్ణయః

మరీచిః— శ్లో॥ పాతే మాతు ర్యథామాసం పిత్రాదీనాం దినత్రయం।
ప్రాచీనపదశీత్యా మపి.

శ్లో॥ పంచమే పంచషష్ఠే తు షడ్దినం పాతసూతకం।
మాతురిత్థ మశౌచం స్యాత్పితుశ్చ త్రిదినం సమమితి॥

తా॥ ఐదవమాసపాత మందైదు దినములును, ఆఱవమాస పాతమందు ఆఱు దినములును, తల్లి కాశౌచము; తండ్రికిని జ్ఞాతులకును మూఁడు దినములు పాతాశౌచ మనియు మరీచిచేఁ జెప్పఁబడెను. మఱియుఁ బ్రాచీనపద్ధతియందు గూడ చెప్పఁ బడియున్నది. ఈపాతాశౌచము నాలుగువర్ణములకు సమానమే గాని భేదములేదని విశేషము చెప్పఁబడినది.

గ్రామాంతరగర్భపాతే విశేషః

శ్లో॥ అదంతజాతే తనయే శిశౌ గర్భచ్యుతే తథా।
సపిండానాంతు సర్వేషా మహోరాత్ర మశౌచకమితి॥

వ్యా:- అదంతజాతేమృతే జ్ఞాతీనా మహోరాత్రవిధానం దహనే
వేదితవ్యం.

తా॥ పైనిఁ జెప్పఁబడినగర్భపాతము గ్రామాంతరమందు జరిగెనేని పిత్రాదులకును జ్ఞాతులకును నొకదినమాశౌచమువిధానము.

చతుర్వింశతిమతే

శ్లో॥ అధస్తా న్నవమా న్మాసా చ్ఛుద్ధిస్స్యా త్త్రినవేకథం।
మృతే ఽవతివా తస్మి న్నహోరాత్రి ర్మాససంఖ్యయేతి।

తా॥ ఏడవనిమిదిమాసములలోపల ప్రసవమైనచో దంపతులకు జ్ఞాతులకును మాససంఖ్యచేఁ గ్రమముగ ౭-౮ దినము లాశౌచము, మాతృకాస్త్రీకి యాదినము లాశౌచము చతుర్వింశతిమతమందుఁ జెప్పఁబడినది. ఏదేశమం దెటు లాచారమో యటు లాచరింపవలెను.

అథసపిండాది నిర్ణయః

వ్యాఘ్రపాదః :—

శ్లో॥ సపిండతాతుపురుషే సప్తమే వినివర్తతే। సమానోదకభావ
స్తునివర్తేతా చతుర్దశాత్। జన్మనామ్నో స్స్మృతే రేకే
తత్పరం గోత్రముచ్యత ఇతి।

వ్యా॥ ఏకస్మిన్ గోత్రే కూటస్థ ప్రభృతి గణితాః పుత్రపౌత్రాదయ
స్సప్తపురుషాః। పరస్పరం సపిండాః। అష్టమప్రభృతి చతుర్దశ
పర్యంతా స్సమానోదకాః। తతః పర మేకవింశతిపర్యంతా స్స
గోత్రాః। పంచదశాత్ప్రాగపి జన్మనామ్నో రుభయో రప్య
న్యతరస్య విస్మృతౌ సగోత్రా ఏవ। అస్మత్కుల ప్రభవోఽయ
మితి స్మరణాభావో జన్మవిస్మృతిః। దేవదత్త నామాఽయ
మితి స్మరణాభావో నామవిస్మృతిః॥

తా॥ కూటస్థుఁడు మొదలుకొని యేడవపురుషునిపర్యంతము సపిండులనియు, యెనిమిదవపురుషుఁడు మొదలుకొని పదునాల్గవపురుషునిపర్యంతము సమానోదకులనియు, పదిహేనవపురుషుఁడు మొదలుకొని యిరువదియొకపురుషునిపర్యంతము సగోత్రులనియు, తెలియవలెను. సమానోదకుఁడని తెలియనప్పుడు సగోత్రుఁడనిగాఁ దెలియవలెను.

నాభిచ్ఛేదనమ్.

అత్రాహ—జైమినిః :—

శ్లో॥ యావన్నచ్ఛిద్యతేనాళం తావన్నాప్నోతిసూతకమ్ ।
ఛిన్నేనాళే తతః పశ్చాత్సూతకంతు విధీయత ఇతి॥

వ్యా:-నాళచ్ఛేదాత్ప్రాక్ సూతకస్పర్శకరణాయ తత్స్నాన యోగ్యకరణాయచ మాతాపిత్రోః పుత్రజనన జ్ఞానేనాంగ తత్సమాప్తిపర్యంతం సూతకం నాస్తీత్యర్థః.

తా॥ పుత్రుడుపుట్టిన స్నానమున్నట్టు జాతకర్మ చేయనట్లుగ నాభిచ్ఛేదముగాక యున్నను మాతాపితరులు స్నానము చేసిన సూతకస్పర్శయోగ్యమునై జాతాశౌచము లేదని యభిప్రాయము.

సమానోదకసగోత్రాశౌచనిర్ణయః

జాబాలిః—

సమానోదకానాంతు త్రిరాత్రాచ్ఛుద్ధిరిష్యత ఇతి.

తా॥ జాతాశౌచమందు సమానోదకులు మూడుదినములు గడచినట్లయితే పరిశుద్ధులగుదురని భావము.

ప్రాచీనగ్రంథే—

సగోత్రవిషయే జననాశౌచవ్యవస్థాస్మరణాత్తేషాం కిమపి నాస్తీతిద్రష్టవ్యం.

తా॥ సగోత్రులవిషయమై జాతాశౌచ మే గ్రంథమందును చెప్పబడనందున వారలకు స్నానమైనను నిమిత్తములేదని తెలియవలెను. మరియును సమానోదకసగోత్రాశౌచములు పైనిచెప్పినప్రకారము నాలుగువర్ణములకు సమానమే కాని భేదము లేదని తెలియవలెను.

సూతికాయాః

పచనాదికర్మస్వధికారనిర్ణయః

పైఠీనసిః- సూ॥ సూతికాం పుత్రవతీం వింశతిరాత్రేణ సర్వకర్మాణి
కారయేన్మాసేన స్త్రీజననీ మితి॥

తా॥ సూతికా స్త్రీ పుత్రుని గన్నచో యిరువదిదినములు గడచినపిమ్మటను, పుత్రికను గన్నచో మాసము గడచినపిమ్మటను పచనాదికర్మముల కర్హురాలని తాత్పర్యము.

పితృగృహేప్రసవే పిత్రాదీనామాశౌచనిర్ణయః

విష్ణురపి:-

సూ॥ సంస్కృతాసు స్త్రీషు నాశౌచం పితృపక్షే । తత్ప్రసవమరణే
పితృగృహే స్యాతాం తదైకరాత్రం త్రిరాత్రంచేతి॥

తా॥ తండ్రియింటియందు, పుత్రిక ప్రసవమైనను మృతినొందినను మాతాపితృభ్రాతలకు మూడుదినములును పితృజ్ఞాతుల కొకదినము నాశౌచమని భావము,

నాభిచ్ఛేదాత్పూర్వం శిశుమరణాశౌచనిర్ణయః

వృద్ధమనుః—జీవన్జాతో యదితతో మృతః సూతక ఏవతు ।
సూతకం సకలంమాతుః పిత్రాదీనాం దినత్రయమితి॥

స్మృత్యంతరేపి

శ్లో॥ నాభికృంతనతః పూర్వం శిశోర్నిష్క్రమణం యది ।
జాతాశౌచంతు సర్వేషాం త్రిరాత్రమితి నిశ్చయః॥
సద్యశ్శుద్ధిస్తుమృతకే పిత్రాదీనాం వినిర్ణయఇతి॥

తా॥ శిశువు ప్రాణముతో బుట్టి నాభిచ్ఛేదమునకు బూర్వము మరణము నొందెనేని తల్లికి పదిదినములును, తండ్రికిని సోదరులకును జ్ఞాతులకును మూడు దినములున్ను జాతాశౌచమనియు, మృతాశౌచము స్నానమాత్రముచే నివర్తించును.

అథదాత్రివిడాచారము, పొడ్డుకోయకముందు శిశువు చనిపోయినయెడల తల్లితోఁబాటు తండ్రి మొదలగుజ్ఞాతులు పదిదినములు పురుడు పట్టుదురు.

నాభిచ్ఛేదాత్పరంశిశుమరణేచాశౌచ నిర్ణయః

ధర్మప్రవృత్తౌ-

శ్లో॥ మృతస్య ప్రసవే చైవ నాభిచ్ఛేదాత్పరం మృతే।
మాతుః పితుశ్చ సర్వేషాం దశాహం జ్ఞాతినాం స్మృతమ్॥

స్మృత్యంతరేపి-

శ్లో॥ ఛిన్ననాభే శ్శిశోర్మృత్యౌ మృతస్య ప్రసవేఽపిచ।
పితుశ్చ గోత్రిణాం చైవ సర్వేషాం పూర్ణసూతకమ్॥

తా॥ అట్లుగర్భమువందే మరణమునొంది శిశువు పుట్టినను నాభిచ్ఛేదనమైన పిమ్మట శిశువు మరణముఁబొందెనేని దలిదండ్రులకును సోదరులకును జ్ఞాతులకును పదిదినములు జాతాశౌచ మనిభావము.

బృహస్పతిః-

శ్లో॥ దశాహాభ్యంతరే బాలే ప్రమీతే తస్య బాంధవైః।
శావాశౌచం నకర్తవ్యం సూత్యాశౌచం విధీయతే॥

తా॥ దశాహములోపలఁగాశిశువు మరణము నొందెనేని వానిజ్ఞాతులకు జాతాశౌచమేకాని మృతాశౌచము లేదని తాత్పర్యము.

కించ- నాభిచ్ఛేదాదూర్ధ్వం శిశుమరణే మాతాపితృభ్రాతౄణాం మృతాశౌచమేవేత్యాహ వ్యాఘ్రః॥

శ్లో॥ జాతే మృతే సపిండానాం సద్యశ్శౌచం విధీయతే దశాహేన్తై
వదంపత్యో స్సోదరాణాం తథైవహి॥

తా॥ నాభిచ్ఛేదనమైనపిమ్మట దశాహమధ్యమందు శిశువుమరణము నొం దెనేజ్ఞాతులకు మృతాశౌచము స్నానముచే నివర్తించుననియు జాతాశౌచము

దశాహశేషముచే నివర్తించుననియు, దలిదండ్రులకును సోదరులకును ఆశౌచము నివ
ర్తియగునంతవరకు మృతాశౌచముగాని జాతాశౌచముగాదనియు, జన్మదినమందే యా
శిశువుమరణము నొందెనేని బంధువులకు మృతాశౌచముగానియు, జన్మదినహానంత
రము దశాహములోపల మరణమునొందెనేని దశాహశేషముచేతనే శుద్ధి
యనియును భావము.

శ్లో॥ అంతర్దశాహే జాతస్య శిశోర్నిష్క్రమణం యది । సూతకే
నైవ శుద్ధిస్స్యాత్ త్రిరాత్రే స్యాత్పితాఽబ్రవీదితి॥

తా॥ జాతిచ్ఛేదనమైనపిమ్మట దశాహములోఁగా ఆశిశువు మరణమునొందె
నేని దలిదండ్రులకును సోదరభ్రాతలకును జాతాశౌచశేషముచేతనే మృతాశౌచము
నివర్తించు ననిభావము.

ద్రావిడానాంతు.

వా॥ ద్రావిడానాంతు కన్యాజననే మాతాపితృభ్రాతౄణాం పితృ
వ్యతత్పుత్రయోః పితామహతద్భ్రాత్రోః త్ర్యహాశౌచం అన్యేషాం
కిమపి నాస్తి । పితృవ్యో భిన్నోదరశ్చేత్తస్యైవాఽశౌచం ।
తత్పుత్రస్యాశౌచంనాస్తి । మాతృకాయాః స్త్రీప్రసవే చత్వా
రింశద్దినా న్యాశౌచం । పుంప్రసవే మాస మాశౌచమ్॥

తా॥ ద్రావిడులకు స్త్రీసంతానము గలిగినప్పుడు తల్లి తండ్రి అన్నదమ్ములు,
పినతండ్రి వారిపుత్రులు, తాతలు పినతాతలు వీరలకుఁ దప్ప యితరులకు జాతాశౌ
చములేవు; భిన్నోదరుఁడగు పినతండ్రియొక్కకొడుకులకును ఆశౌచములేదు. స్త్రీ
ప్రసవమునందు నలుబది దినములును పురుషప్రసవమునందు ముప్పదిదినములును దల్లికి
జాతాశౌచము.

వా॥ పితృగృహే పుత్రీప్రసూతా చేత్తన్మాతాపిత్రో స్త్రిరాత్రం
తద్భ్రాతు రేకరాత్రం । జ్ఞాతీనాం కిమపి నాస్తి॥

తా॥ తల్లిదండ్రులయింట ప్రసవించినదానిఁ దలిదండ్రులకు మూఁడుదినములును,
అన్నదమ్ముల కొకదినంబును ఆశౌచముగలదు. జ్ఞాతులకేమియులేదు.

వా॥ దశాహమధ్యే శిశుమరణే మాతాపిత్రో ర్దశాహశేష పర్యంతం మృతకాశౌచం । భ్రాతౄణాం జ్ఞాత్యాశౌచమేవ । దశమ దినే శిశుమరణే మాతాపిత్రో ర్దశాహా దూర్ధ్వం ద్విరాత్రం। తస్మిన్నేవదినే అర్ధయామే శిశుమరణే త్రిరాత్రం । అన్య త్సర్వం సమానం॥

తా॥ పదిదినములలోపల శిశువు మరణించినయెడల బుట్టినదినము మొదలుకొని పదిదినములవఱకు దల్లిదండ్రులకు మృతాశౌచము, అన్నదమ్ములకు జ్ఞాతిమాత్ర ముండును. పదియవనాడు శిశువు మరణించినయెడఁ బిదపరెండుదినము లాశౌచము పట్టవలయు, పదియవదినమున రెండుజాముల శిశువు మరణించినయెడ మూఁడు దినము లాశౌచము; మిగిలిన దంతయు సమానము.

అతిక్రాన్తాశౌచమ్

శ్లో॥ సపిండానా మతిక్రాన్తం సూత్యాశౌచం న విద్యతే ।
పితా శ్రుత్వా పుత్త్రజన్మ స్నానా చ్ఛుద్ధో భవ త్యలమ్॥

తా॥ సపిండులకుఁ గడచిపోయిన యాశౌచ ముండనక్కఱలేదు. తండ్రి పుత్త్రజన్మము విని స్నానముచేసినతోడనే పరిశుద్ధుఁ డగును.

దశాహోపరి పుత్త్రమరణే

శ్లో॥ దశాహానంతరం పుత్త్రే మృతే పిత్రో ర్దినత్రయమ్ ।
భిన్నోదరాణాం భ్రాతౄణాం సోదరాణాం తథైవచ ।
అవివాహితకన్యానా మేవమేవ భవేదఘమ్॥

తా॥ పదిదినములకుఁ బర్యాయిఁ బుత్త్రుఁడు మృతిఁబొందినయెడఁ దల్లిదండ్రులకును సోదరులకును భిన్నోదరులకును (సవతితల్లికొడుకులు) పెండ్లికానియక్కచెల్లెండ్రకును మూఁడునాళ్లు మృతాశౌచం బుండును.

శ్లో॥ ఇతరేషాం సపిండానాం నిర్ణయం యచ్చ తచ్ఛృణు ।
సప్తమాష్టమపర్యన్తం ద్వివర్షా ద్దిన మీరితమ్॥

తా॥ ఇతరయతైనసపిండులకు పూర్ణమాసపర్యంతము సద్యస్స్నానముతో విశ్రుతంమును. పిమ్మట రెండేండ్లవఱకు ఒక్కదిన మాశౌచ మని తాత్పర్యము.

అనుపనీత మృతాశౌచమ్.

శ్లో॥ అర్వాగుపనయా ద్విప్రో ర్వ్యాత్యాగాంచ దినత్రయం ।
అర్వాగ్దంతోద్గమా చ్చాలా త్తథోపనయనా త్క్రమాత్ ॥
సద్యోదినం త్రిరాత్రంచ సపిండానాం ప్రకీర్తితం ।
దహనేతు త్రిరాత్రం స్యా దాశౌచ మపి గోత్రిణాం ॥
అజాతదంతదహనే త్యాగే చైకాహ ముచ్యతే ।
అతీత్యాంతం హ్యుపనయా దర్వాక్స్నా స్త్యేవ కస్యచిత్ ॥

తా॥ ఉపనయనము కాకమునుపు బాలుఁడు మరణించినయెడ మాతాపితృభ్రాతలకును జ్ఞాతులకును మూఁడుదినము లాశౌచము; దంతములు రాకమునుపు శిశువు మృతిఁబొందినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. పుట్టువెంట్రుకలు తీయక ముండైనయెడ నొకదినము. ఉపనయనము కాకముందైనయెడల మూఁడుదినములును జ్ఞాతుల కాశౌచము. అందు అనుపనీతమృతశిశువును దహనము చేసినపక్షమున మూఁడుదినములును, పండ్లురాకమునుపు దహనముగాని త్యాగముగాని చేసినప్పుడు ఒక్కదినమును జ్ఞాతుల కాశౌచము. అనుపనీతమరణమునందుఁ గాలాంతరాశౌచము పిత్రాదిజ్ఞాతుల కంతటికి లేదు. అనుపనీతునికి దహనాది సంస్కారములను దేశాచారము ననుసరించి జరుపవలయును.

కన్యామరణాశౌచమ్.

శ్లో॥ అనూఢాయా మృతౌ పిత్రో ర్భ్రాత్రోస్త్యాగాంచ దినత్రయం
దిన మాదంతజననా దితిధర్మవిదో విదుః ।
జ్ఞాతీనాం స్నానమాచౌలా దావాగ్దానా ద్దినంభవేత్ ।
వాగ్దానేతు త్రిరాత్రంస్యా త్పితృభర్తృకులద్వయోః ।
అనూఢాచే ద్విజః పశ్యే ద్దశాహం తన్మృతౌ భవేత్ ॥

తా॥ పెండ్లి గానిస్త్రీ మరణించినప్పుడు మాతాపితృభ్రాతలకు మూఁడుదినము లాశౌచము. దంతములు రాకముందే చనిపోయిన యెడ నొక్కదినంబని కొందఱు వచించిరి. దంతములువచ్చిన తరువాత చౌలకర్మ కాకమునుపు మరణించినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. చౌలకర్మ జరిగినది మొదలుకొనిగాని మూఁడవసంవత్సరము మొదలుకొనిగాని వాగ్దానములోపల మరణించెనేని జ్ఞాతుల కొక్కదినంబును, వాగ్దానము మొదలుకొని వివాహములోపల మరణించెనేని తండ్రితరపువారికిని పెనిమిటి తరపువారికిని మూఁడుదినములును ఆశౌచము పెండ్లికాకమునుపు రజస్వలయై మరణించినయెడల సంపూర్ణమును బహిష్ఠదినము లాశౌచము.

ఉపనీతమృతాశౌచమ్.

శ్లో॥ ఉపనీతమృతౌ పూర్ణం సర్వేషాం మృతబంధవే ।
సోదకానాం త్రిదినం సగోత్రాణాంతు మజ్జనమ్ ।
ఉపనీతశబ్దో వివాహితస్త్రీణా మప్యుపలక్షకః ।
స్త్రీణా ముపనయనస్థానే వివాహః పరికీర్తితః ॥

తా॥ ఉపనీతుడు మరణించినయెడల సపిండులకు సంపూర్ణాశౌచము; సమానోదకులకు మూఁడుదినములు మాత్రము - సగోత్రులకు స్నానముతో సరి- అనుపనీతుడు మరణించినప్పుడును, వివాహముగానిస్త్రీ మరణించినప్పుడును, వివాహముకానివారు మరణించినప్పుడును, సమానోదకులకు స్నానముతో సరి- స్త్రీలకుపనయనములేదు - దానికిఁ బ్రత్యామ్నాయమై వివాహము నియమింపఁబడెను.

ప్రసూతిమరణాశౌచమ్.

వా॥ వివాహా దూర్ధ్వం పితృగృహే ప్రసూతిమరణే మాతాపితృభ్రాతౄణా మనూఢభగినీనాంచ త్రిరాత్రం । జ్ఞాతీనామేకరాత్రిం భ్రాతృపత్నీనాం స్నానమాత్రం । దాయిదానాంతు మాతాపిత్రో స్త్రిరాత్రిం భ్రాతృభగినీనామేకరాత్రిం జ్ఞాతీనాం కిమపి నాస్తి ॥

తా॥ వివాహితస్త్రీ తల్లిదండ్రుల యింట మరణించినపుడు తల్లి, తండ్రి, అన్నదమ్ములు, పెండ్లికాని చెల్లెండ్రు, వీరలకు మూఁడుదినములును, దాయాదులకొకదినమును, సూతకము అన్నదమ్ములభార్యలకు స్నానముతో సరి. ద్వితీయకులలోఁ దలిదండ్రులకు మూఁడుది... అన్నదమ్ములకు, చెల్లెండ్రకు ఒకదినము; దాయాదుల కేమియు లేదు.

వా॥ యది మాతాపితృభ్రాతరో విభక్తాః। భిన్నగృహవాసినశ్చేత్ పితృగృహే మరణే। పిత్రోరేవ త్రిరాత్రం। భ్రాతృగృహే చేత్ భ్రాతురేవ త్రిరాత్రం। జ్ఞాతిగృహే చేత్ తేషామేకరాత్రం। అన్యత్ర మరణే మాతాపితృభ్రాతౄణాం పక్షిణీ। జ్ఞాతీనాం కిమపి నాస్తి

తా॥ పితాపుత్రులు విభక్తులై వేఱ్వేఱు గృహములం దుండినపుడు ఎవరింట మరణించునో వారికి మూఁడుదినములు సూతకము. తక్కినవారికి ఒకదినము. జ్ఞాతులయింట మరణించినపుడు పితాపుత్రులకొక్కదినమును జ్ఞాతులకు మూఁడుదినములును. అన్యగ్రామమున జరిగినయెడల మాతాపితృభ్రాతలకు ౧½ దినము. జ్ఞాతులకేమియు లేదు.

మాతాపితృమృతాశౌచమ్

వా॥ స్వగృహే పరగృహే వా మాతాపిత్రోర్మరణే పుత్ర్యాః త్రిరాత్రమ్.

తా॥ తలిదండ్రులు ఎక్కడమరణించినను కూఁతురికి మూఁడు దినములు సూతకము.

సహోదరమృతాశౌచమ్

వా॥ భగినీగృహే భ్రాతృమరణే భగిన్యా త్రిరాత్రం పరగృహే పక్షిణీ గ్రామాంతరే ఏకరాత్రం.

తా॥ సోదరమరణము చెల్లెలింటజరిగినపుడు చెల్లెలికి మూఁడుదినములు-

ఇతరగృహంబున జరిగినయెడ చెల్లెలికి ౧౪ దినము దేశాంతరమందైనయెడ ఒక్క దినము మూతకము.

మాతామహ్యాదిమృతాశౌచమ్

వా॥ మాతామహ మాతామహీ మాతృష్వస్రమాతుల మాతులానీ దౌహిత్రిభాగినేయానాం సన్నిధానమరణే త్రిరాత్రిం అసన్నిధానే పక్షిణీ.

తా॥ అమ్మతండ్రి- అమ్మమ్మ- పినతల్లి- పెదతల్లి- మేనమామ- అతనిపెండ్లాము- కూతురికొడుకు- మేనల్లుడు, వీరుమరణించినపుడు మూడుదినములు. దేశాంతరమునందుండివినినయెడల ౧౺ దినముమూతకము.

శ్వశ్రూశ్వశురమృతాశౌచమ్

వా॥ శ్వశ్రూశ్వశురయో స్సన్నిధానే జీవద్భార్యస్య జామాతుస్త్రిరాత్రం అసన్నిధానే పక్షిణీ మృతభార్యస్య జామాతు స్సన్నిధానేప్యేకరాత్రంభార్యాసంతతౌ స్థితాయాంతుత్రిరాత్రం

తా॥ భార్యయుండగాపురుషు అత్తమామలు మరణించినయెడ మూడు దినములు- దేశాంతరంబున వినినయెడల ౧౺దినము. అత్తమామలు సమీపమునందు మరణించినపుడు అపత్నీకునకు అనగా భార్యలేనివాని కొక్కరాత్రిమూతకము. భార్యయున్నను లేకున్నను సంతానమున్నయెడల మూడుదినములు మూతకము.

స్యాలాదిమరణాశౌచమ్

వా॥ భగినీపతేస్తు స్వగృహేపరగృహే వాస్యాలమరణే ఏకరాత్రిం। స్యాలపుత్రమరణే ప్యేకరాత్రం॥

తా॥ భార్యయొక్క అన్నదమ్ముల మరణమునందును వారిపుత్రుల మరణమునందును, ఒక్కదినము మూతకము. గ్రామాంతరంబున జరిగినయెడ స్నానముతోసరి.

అనుపనీతభ్రాత్రాది మరణమునందు.

వా॥ అనుపనీత భ్రాతృమరణే సన్నిధానేపి భగిన్యా స్నానమాత్రం। భ్రాతృపుత్రమరణే ప్యేవమేవ।

తా॥ ఒకరుగాని తమ్ముఁడు చెల్లెలుఁడు గాని ఏకగ్రామంబున మరణించి నపుడు త్రిరాత్రి స్నానములో సరి.

భగినీమృతాశౌచమ్.

వా॥ భ్రాతృగృహే భగినీమరణే భ్రాతుస్త్రిరాత్రం । పరగృహేప క్షిణీ । గ్రామాంతరే ఏకరాత్రం॥

తా॥ చెల్లెలి మరణము అన్నదమ్ముల యింట జరిగినయెడల వారికిమూఁడుదిన ములును ఇతరునియింటజరిగిన ౧½ దినమును, ఇతరదేశంబున జరిగిన నొక్కదినంబును ఆశౌచము.

దత్తపుత్రమృతాశౌచమ్

వా॥ దత్తపుత్రమరణే పూర్వాపరపిత్రో స్తత్పుత్రాణాంచ త్రిరాత్రం। అసన్నిధానే త్వేకరాత్రం। పితృద్వయజ్ఞాతీనాం సన్నిధానేచైక రాత్రం। అసన్నిధానే స్నానమాత్రం। అనుపనీతదత్త పుత్ర మరణేతు సన్నిధానేపి స్నానమాత్రం। దత్తస్యపుత్రజననే మర ణేవా ఉపనయనాత్పరమపి జనకవర్గస్య స్నానమాత్రం। దత్తస్య జనకపితృ మరణేత్రిరాత్రం। ప్రతిగ్రహీతృపితృమరణే దశరాత్రం తన్మరణే ప్రతిగ్రహీతు రేకరాత్రం। యదిదత్త స్వీకారానంతరం జాతఔరసపుత్రస్సం స్కర్తాతదా దత్తస్య త్రిరాత్రమేవ॥

తా॥ అనుపనీత దత్తపుత్ర మరణమునందు జనకతండ్రికి పెంపుడుతండ్రికి వానిపుత్రులకును మూఁడు దినము లాశౌచము. దేశాంతరమునందైన యెడల నొక దినము ఉభయజ్ఞాతులకు సమీపమునం దొక్కరాత్రి, దూరపుజ్ఞాతులకు స్నానముతోసరి దత్తపుత్రునకు పనయనముగాక సమీపమున మరణమునొందినను జ్ఞాతులకు స్నాన ముతోసరి. దత్తునకు పుత్రుఁడుపుట్టినను ఉపనీతుఁడై మరణించినను జనకపితృసంబం ధిజ్ఞాతులకు స్నానముతోసరి. జనకపితృ మరణమునందు దత్తపుత్రునకు మూఁడుదిన

ములు మాత్రము, ఉపనయనమగు దత్తునకుగాని ప్రతిగృహీతగాని మరణించినప్పుడు పరస్పరము పదిదినములాశౌచము. దత్తత జరిగినపిదప భోగపుత్రుడు కలిగి కర్మలు చేయుచుండునప్పుడు పితృమరణమునందు దత్తునకు మూడుదినములు మాత్రము.

ఆత్మబంధ్వాది మృతాశౌచమ్

వా॥ ఆత్మబంధూనాం మాతృబంధూనాం పితృబంధూనాంచ మరణే సన్నిధానే పక్షిణీ । అసన్నిధానేత్వేకరాత్రం॥

తా॥ ఆత్మబంధువులు- పితృబంధువులు- మాతృబంధువులు- వీరలు దగ్గఱ మరణించినప్పుడు ౧½ దినము. దేశాంతరమునందు జరిగినయెడల ఒకదినము మాత్రము

సాపత్న్యమాతృవర్గమృతాశౌచమ్

వా॥ సాపత్న్యమాతృవర్గ మాతులాదేర్మరణే సన్నిధానే ఏకరాత్రం । అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ సవతితల్లి సహోదరులు మొదలగువారు మరణించినపుడు సమీపమునందొకదినము, దేశాంతరమునందైనయెడల స్నానముతోసరి.

దత్తప్రతిగ్రహీతృవర్గమాతులాది మృతాశౌచమ్

వా॥ దత్తస్య ప్రతిగ్రహీతృవర్గస్య మాతులాదేర్మరణే దత్తస్య సన్నిధానే ఏకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం. దత్తజనకవర్గస్య మాతులాదేర్మరణే సన్నిధానే ఏకరాత్రం॥

తా॥ పెంపుడుతల్లియొక్క అన్నదమ్ములు మొదలగువారు మరణించినపుడు దత్తపుత్రునకు సమీపమునందొకదినము, అన్యగ్రామమునందు స్నానముతోసరి. దత్తునకు జనకతల్లి యన్నదమ్ములు మరణించినప్పుడు ఒక్కదినము మాత్రము, ఇతరగ్రామమునందు స్నానముతోసరి.

సాపత్న్యపుత్ర్యాదిమృతాశౌచమ్.

వా॥ సపత్నీపుత్రీమరణే సాపత్న్యమాతురేకరాత్రం । మాతృసపత్నీ మరణే సపత్నీపుత్ర్యా అప్యేకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ పసిబిడ్డలు మరణించినప్పుడు సపిండులకు ఒకదినము, సూతికల్లిదండ్రులకు సపిండులకుగూడ ఒకదినము, దూరముగనుండినయెడల స్నానముతో శుద్ధి.

అసపిండమృతాశౌచమ్.

వా॥ దౌహిత్రభాగినేయవ్యతిరిక్తానా మసపిండానా ముపనయనా త్పూర్వంమరణే సన్నిధానేపి స్నానమాత్రం। దౌహిత్రభాగినే యయోస్తు ప్రాగుపనయనా న్మరణే పక్షిణీ। తదూర్ధ్వం త్రిరాత్రం దూరాత్పూర్వంతు స్నానమాత్రం॥

తా॥ దౌహిత్రుడు మేనల్లుడు తప్ప తక్కిన యుపనీతులుగాని అసపిండులు సమీపమున మరణించిన స్నానముతో శుద్ధి. దౌహిత్రుడు, మేనల్లుడు, వీరు అనుపనీతులై మరణించినప్పుడు ౧½ దినము, ఉపనీతులైనయెడల త్రిరాత్రము, దూరముగా మరణించినప్పుడు స్నానముతో శుద్ధి.

వా॥ మాతృష్వస్రాదీనా మసపిండస్త్రీణాం వివాహాత్పూర్వం మరణే సన్నిధానేపి స్నానమాత్రం॥

తా॥ అసపిండులగు పినతల్లి మొదలగు స్త్రీలు అవివాహితలై సన్నిధి మరణించినను స్నానముతో శుద్ధి.

జామాతృమృతాశౌచమ్.

వా॥ జామాతృమరణే సన్నిధానే పక్షిణీ। అసన్నిధానే త్వేకరాత్రం తస్యైవ శ్వశ్రూగృహే మరణే త్రిరాత్రం॥

తా॥ అల్లునిమరణము సమీపమున జరిగిన ౧½ దినము, దూరమున జరిగిన ఒక దినము. తనయింట మరణించినయెడల మామకు మూడుదినములు సూతకము.

వా॥ యోనిసంబంధేషు తేష్వేవపురుషా స్తత్పత్నీనాం మరణే సన్నిధానే స్నానమాత్రం। మాతులాద్యాస్తు వివిధా నాత్ త్రిరాత్రం। యోనిసంబంధేషు యాస్త్రియ స్తాసాం మరణేపి స్నానమాత్రం॥

తా॥ జ్ఞాతిసంబంధములగు పుత్రులయొక్క భార్యలును, అక్కచెల్లెండ్రయొక్క భర్తలును మరణించినప్పుడు స్నానముతో పరిశుద్ధి. మేనమామభార్య మరణించినప్పుడు మూడుదినములుండవలెను.

గురుశిష్యమృతాశౌచమ్.

వా॥ జప్యమంత్రోపదేష్టారి మృతే సన్నిధానే పక్షిరాత్రిం। అసన్నిధా
నే సజ్యోతిః॥ తచ్ఛిష్యమృతౌ తస్యాపి తథైవ॥

తా॥ మంత్రోపదేశము చేసినగురువు సమీపమున మరణించినప్పుడు శిష్యునకొక్క రాత్రిమాత్రము. దూరమున సంధ్యాదయముల విన్నది మొదలు దినము ను జ్యోతిర్వరకు మాత్రము. శిష్యుడు మరణించినప్పుడు గురువునకు నాటిరాత్రిమాత్ర మగును.

వా॥ పరిణీతానాం స్త్రీణాం మాతృపితృ భ్రాతృపితృవ్యమాతులాదిపితృ
వర్గ బంధుమరణే స్నానమాత్రమితిధర్మ ప్రవృత్త్యనుసారిణ
అంధ్రాదయః। ఇతరే తుపక్షిణ్యాదిక మాచరంతి। ద్రావిడా
స్తు సర్వసాధారణ్యేన పరిణీతాస్త్రియ స్తత్పితృయోగినశ్చ
పక్షిణ్యాదిక మాచరంతి॥

తా॥ పెండ్లి అయినస్త్రీలు మాతృపితృభ్రాతృపితృవ్యులు తప్ప తక్కిన పితృవర్గ బంధువుల మరణమునందు స్నానమాత్రము పాటించవలెనని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది. కొందరు పక్షిణ్యాద్యాశౌచము నవలంబించుచున్నారు. ద్రావిడులలో విశేషముగా వివాహితస్త్రీలు, వారి పితృయోగులును ఒకరికొకరు పక్షిణ్యాద్యాశౌచము పట్టుచున్నారు.

అతిక్రాంతాశౌచనిరూపణమ్.

శ్లో॥ తత్రదాశౌచమాఖ్యాత మతిక్రాంత మనేకధా।

తా॥ జ్ఞాతుల మరణకాలము అతిక్రమించి వినబడుటయందు అనేక విధములగును.

వా॥ జ్ఞాతీనాం మరణాదశాహమధ్యే శ్రుతంచేద్ద శాహశేషేణశు
ద్ధిః॥ దశాహాదూర్ధ్వంతు మాసత్రయ మధ్యేత్రిరాత్రం । తతష్ష
ణ్మాస మధ్యేపక్షిణీ । తతస్సం వత్సరపర్యంత మేకరాత్రం సంవ
త్సరా దూర్ధ్వంతు స్నానమాత్రం । నవమాసాదూర్ధ్వం స్నా
నమాత్రమిత్యేకే॥

తా॥ మరణించిన దినము మొదలుకొని పదిదినములలోపల జ్ఞాతిమరణ వృత్తాంతము వినియెడల శేషించినదినములవరకు సూతకము పట్టవలెను. పదిదినములు దాటినతరువాత మూడునెలలలోపల వినవచ్చినయెడల మూడుదినములును అటుపైని ఆరునెలలలోపల వినవచ్చిన ౧॥ దినము, అటుపిమ్మట సంవత్సరము ముగియులోపల వినినయెడల ఒకరాత్రియు సూతకము, సంవత్సరము అయినపిదప స్నానముతోశుద్ధి, మరణించిన తొమ్మిదిమాసములకుపైన వినినయెడల స్నానమాత్రమని కొందరు చెప్పుదురు

త్రిరాత్రాశౌచమ్.

వా॥ త్రిరాత్రాశౌచినాంమరణం త్రిరాత్రమధ్యే శ్రుతంచేచ్ఛే
షేణశుద్ధిః । త్రిరాత్రేతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ త్రిరాత్ర సూతకముగలవారు మూడు దినములలోపల వినినయెడల శేషించిన దినములవరకు సూతకము పట్టవలెను. మూడు దినములు అయినపిమ్మట వినినయెడ స్నానముతోశుద్ధి.

పక్షిణ్యాశౌచమ్.

వా॥ పక్షిణ్యాశౌచినాంతుమరణం పక్షిణీమధ్యే శ్రుతంచేత్తచ్ఛే
షేణశుద్ధిః॥ పక్షిణీకాలేఽతిక్రాంతే స్నానమాత్రం । యావజ్జీవం
పక్షిణీత్యేకే॥

తా॥ పక్షిణ్యాశౌచముగలవారు పక్షిణీమధ్యమున వినినయెడల మిగిలినదినములందు సూతకము పట్టవలెను. అటుపిమ్మట వినినయెడల స్నానముతోశుద్ధి. ఎప్పుడు వినినను ౧॥ దినము పట్టవలెనని కొందరు చెప్పుదురు,

ఏకరాత్రాశౌచమ్.

మూ॥ ఏకరాత్రాశౌచినాం తేషాం రాత్ర్యతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ ఏకరాత్రాశౌచము గలవారు, ఒకరాత్రి అయిన తరువాత వినినయెడల స్నానము మాత్రము చేయవలయును.

మాతాపితృమృతాశౌచమ్.

వా॥ మాతాపితృవిషయే దత్తకన్యాయా దశాహాభ్యంతరే త్రిరాత్రం। తదూర్ధ్వం పక్షిణీతి ధర్మప్రవృత్తిమతానుసారేణ త్రిరాత్రే అతిక్రాంతే స్నానమిత్యన్యే।

తా॥ వివాహితస్త్రీ తల్లిదండ్రుల మరణవార్తను ౧౦ దినములలోపల వినినయెడల మూడు దినములు మూతకము పట్టవలెను, అటుపిమ్మట వినినయెడల ౧½ దినము అని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది, మరణించిన పిమ్మట మూడు దినములకు పైన వినినయెడల స్నానము మాత్రము చేయవలెను.

పుత్రికాభగిన్యాశౌచమ్.

వా॥ పుత్రికాభగినీభ్రాతృపితృవ్యమాతులానాం దశాహాభ్యంతరే పక్షిణీ। తదూర్ధ్వమేకరాత్రమితి ధర్మప్రవృత్తిః॥ యావజ్జీవం పక్షిణీత్యపరః పక్షః॥ పక్షిణీకాలాతీతే స్నానమితి తృతీయః॥

తా॥ కూతురు, చెల్లెలు, అన్నదమ్ములు పినతండ్రి మేనమామలు మరణించినప్పుడు వారి పది దినములలోపల పక్షిణ్యాశౌచము. అటుపిమ్మట వినినయెడల ఒకరాత్రి అని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది. ఎప్పుడు వినినను పక్షిణి యని కొందఱు చెప్పిరి. పక్షిణ్యాశౌచము పట్టదగిన కాలము అతిక్రమించిన యెడల స్నానమాత్రము అని మఱికొందఱు చెప్పిరి.

ప్రహాయోగికుల స్వరూపమ్.

శ్లో॥ మాతృష్వసృసుతాః పుత్రాః పితృష్వసృసుతస్త్రియః। స్వసా పితృవ్యపుత్రశ్చ స్వసృపుత్రః పితృష్వసా। భ్రాతృపుత్రశ్చ దౌహిత్రః

పౌత్రీతత్సుతే తథాగినా। త్రిరాత్రం సాపత్న్యేవ త్వేవపక్షిణ్యా శౌచినామితః॥

తా॥ పెద్దతల్లియొక్క, పుత్రీపుత్రులును, పినతల్లియొక్క పుత్రీపుత్రులును, ఒకరికొకరు ప్రతియోగులగుదురు. మేనత్తయొక్క పుత్రీపుత్రులును, మేనమామయొక్క పుత్రీపుత్రులును ఒకరికొకరు ప్రతియోగులు, చెల్లెలి- అక్క, అన్న, అక్కకు, చెల్లెలు తమ్ముడు ప్రతియోగులు, కూతురు కొడుకుకు పెదతండ్రి పుత్రీపుత్రులు ప్రతియోగులు, మేనకోడలకు మేనత్త మేనమామ వీరలు ప్రతియోగులు మేనత్తకు, మేనల్లుడు మేనకోడలు వీరు ప్రతియోగులు భార్యపుత్రికకు మేనత్త పినతల్లి పెదతల్లియు ప్రతియోగులు, భార్యకు రాలికి తల్లిదండ్రి, తల్లితండ్రి ప్రతియోగులు, కుమారునికి తండ్రితల్లి తాతయు ప్రతియోగులగుదురు. వీరలుమరణించినపుడు పక్షిణి (౧½ దినము) ఆశౌచముగలదు.

పుత్రమృతాశౌచమ్.

వా॥ పుత్రవిషయే పితుర్దశాహాదూర్ధ్వం సంవత్సరపర్యంతం త్రి
రాత్రం తదూర్ధ్వంతుస్నానమాత్రం ఏకరాత్రమితి కేచిద్వదం
తి అకృతక్రియేవృత్తే సంవత్సరాదూర్ధ్వ మపిత్రిరాత్రమస్తి॥

తా॥ పుత్రుడుమరణించినపుడు ౧౦ దినములకుపైన సంవత్సరములోపల విన్న యెడలతండ్రికి మూడుదినములాశౌచము, అటుపిమ్మట విన్న యెడలస్నానమాత్రమని కొందరును, ఒకరాత్రియని మరికొందరును వచించిరి. పుత్రునికి పరలోకక్రియలు జరగనియెడల సంవత్సరానంతరము కూడ తండ్రికి మూడుదినములు సూతకము.

సాపత్న్యమాతృమరణే

వా॥ సాపత్న్యమాతృమరణే సంవత్సర పర్యంతంత్రిరాత్రం సంవత్స
రాదూర్ధ్వం యావజ్జీవంపక్షిణీ। తస్యా అకృతక్రియత్వే అనపత్య
త్వేచసంవత్సరా దర్వాగ్దశరాత్రం, తదూర్ధ్వంత్రిరాత్రం
ఇదరీవసాపత్న్య మాతురాశౌచంత్రింశద్యోజనదేశవ్యవధానే
నభవతి॥

తా॥ పరతిత్తల్లి మరణించినప్పుడు ౧౦ దినములకుపైన సంవత్సరములోపల ప్రత్యక్షమ మూడుదినములాశౌచము, సంవత్సరమునకు పైన ఎప్పుడువినినను స్నానాశౌచము, పరతిత్తల్లికి సంతానములేక పరలోకక్రియలు జరుగునప్పుడు, సంవత్సరములోపల వినిను ౧౦దినములు. మాతకు సంవత్సరమునకు పిమ్మట వినినయెడ మూడుదినములు. ఈ పరతిత్తల్లి ఆశౌచము మూడుదినములు మాతృసంబంధమునకు కర్తలను విడువకూడదు.

మాతాపిత్రోర్మరణే.

వా॥ మాతాపిత్రోర్మరణే తయోరిక్ప్రతిక్రియత్వేన మాసత్రయం దశ రాత్రిః । స్వశ్రుశ్వశురయోస్తుమిత్రే పక్షిణ్యాంతం దశరాత్రం । తదూర్ధ్వం త్రిరాత్రం । దశాహమధ్యే స్మృతించేత్తత్త్వేన శుద్ధిః॥

తా॥ పిల్లదంప్రతులు చనిపోయినప్పుడు వారికి ప్రేతక్రియలు జరిగినయెడల వాను ప్రతిక్రియందు కాలములో చెప్పమునినను ౧౦దినములాశౌచముపట్టవలెను, ప్రేతకృత్యములు జరిగినయెడల షష్ఠదిన సంవత్సరములోపల చెప్పుడు వినిన, పదిదినములు మాత్రము. అటుపిమ్మట వినినయెడల మూడుదినములు, మరణించినదినములలోపల వినినయెడల మిగిలిన దినములయందు మాత్రమే నాశౌచము.

అనేకాశౌచ సన్నిపాతాశౌచమ్.

వా॥ సమయోస్సజాతీయయోరాశౌచయోః పూర్వాపర్యేణసన్ని పాతే పూర్వాశౌచకాలేనైవశుద్ధిః॥ విషమకాల యోస్సజాతీ య యోరాశౌచయోస్సన్నిపాతే పూర్వంవాపరంవాయ ద్దీర్ఘ కాలంతేనైవశుద్ధిః అల్పమపి పూర్వాశౌచ ముత్తరాశౌచా ర్ధాధికకాలం చేదల్పేనైవశుద్ధిః॥

తా॥ సమానకాలము గలదియు, ఒక్కజాతిగలదియు నగు ఆశౌచములేక కాలముననచ్చినయెడల మొదటిదానివలన మాత్రమే శుద్ధి కలుగును. రెండవది అక్కరలేదు. ఒక్కజాతిగల మాతకము లేయైన్ను తక్కువకాలము గలిగియుండిన, ఎక్కువ

కాలముగల సూతకముమాత్ర మవలంబింపవలయును. మొదటివద్విర సూతకము గొంచెము కాలముగలదైనను, రెండవసూతకము యొక్క సగము కాలముకన్న గొంచె ముక్కువకాలము కలిగియుండిన, మొదటివచ్చిన యాశౌచముచే పట్టవలయును

ఏకకాలేజాతమృతాశౌచమ్.

వా॥ విజాతీయ యోర్యోగే సమే నాధిక్యేన వాశౌచే శుద్ధిః సూతిరక్ష
కాలాచేన్నా త్యాశౌచేన శుద్ధిః

తా॥ జాతి, మృతిసూతకము లొక్కసారిగా వచ్చినపుడు, మృతసూతకము సమానకాలాధిక్యములు గలదైనను మృతసూతకము నే అవలంబింపవలయును. జాతాశౌచ మధిక కాలము గల్గియుండిన దానిని పట్టవలయును.

పూర్ణాశౌచాంతేపునరాశౌచమ్.

వా॥ పూర్ణాశౌచస్యదశమదినేపునః పూర్ణాశౌచాంతరేప్రాప్తేపూర్వ
స్యాశౌచాపూర్ణాశౌచామధ్యేముక్తిరాశౌచాదినద్వయంకుర్యా
త్ దశమదినస్య ప్రభాతేయామేసూర్యోదయాత్ప్రాక్ప్రాప్తస్య
స్మిన్ పూర్ణాశౌచే ప్రాప్తే పూర్వస్యామధ్యేదినత్రయము
త్తరాశౌచం కుర్యాత్। మాతాపిత్రోర్మరణాశౌచస్య అశౌ
చాంతరేణయోగే పూర్వేణ సంకరేణవా మాతాపిత్రోరా
శౌచేనశుద్ధిః॥

తా॥ పూర్ణాశౌచము యొక్క పదవదినమున వేరొక పూర్ణాశౌచము కలిగినయెడల, మొదటిది పూర్తి అయినదానికి రెండవదానికి రెండుదినములు సూతకము పట్టవలయును. పదవదినాంత్యమయామమునందు సూర్యోదయమునకు పూర్వమందొక కలిగినయెడల పిమ్మట రెండవదానికి మూడుదినములు పట్టవలయును, తలిదండ్రులమరణాశౌచమధ్యమునందైనను, లేక వారిమరణమునకు ముందైనను, వేరొకసూతకము కలిగినయెడల మాతాపితౄశౌచమును మాత్రమే పట్టవలయును.

వా॥ దాహకస్యయద్దహన నిమిత్తమాశౌచం తస్యాశౌచాంతరేణ
యోగే దహనాశౌచేనశుద్ధిః॥

తా॥ దహనము చేసినవానికి గలిగియుండు దహనసూతక మధ్యమున నితర సూతకము గలిగినయెడల మొదటిదానిచేతనే శుద్ధి కలుగుచున్నది.

మాతాపిత్రాణాం పుత్రజననాశౌచమ్.

వా॥ మాతాపిత్రోః పుత్రజన్మనిమిత్తాశౌచస్య అశౌచాంతరేణ యోగే పుత్రజననాశౌచేనశుద్ధిః । పుత్రజననస్యైవమేవ । పితుః ప్రేత సంస్కర్తృత్వేతు పూర్వేణ వాపరేణ వా ప్రేతాశౌచేనైవపుత్రజననాశౌచస్యనివృత్తిః । అసంస్కర్తృత్వేతు మృతాశౌచ మపిజననాశౌచేనశుధ్యతి కేచిత్తు సంస్కర్తురపి పుత్రజననాశౌచమేవ ప్రబలమిత్యాహుః।

తా॥ తల్లిదండ్రులకు పుత్రజననసంబంధమగు పురుడు కలిగియుండగా పురుడు కేట్లొకటివచ్చినయెడల మొదటిదానిని మాత్రమే అవలంబింపవలయు; మృతుని జననమునందును నైపరీకారము; తండ్రికి ప్రేతసంస్కారము చేయునపుడుగాని అంతకు ముందుగాని పుత్రజననాశౌచము గలిగినపుడు మృతసూతకమును మాత్రమే అవలంబింపవలయు, ప్రేతకృత్యముల నొనర్పక అశౌచమును మాత్రము పట్టియుండునపుడు పుత్రుడు గలిగినయెడ మొదటి దానిని విడిచి జాతాశౌచమును పట్టవలయు; ప్రేత సంస్కారముల నొనర్పు వానికిని పుత్రజననాశౌచము ప్రబలమని కొందరు వచించెదరు.

పితృమరణానంతరే మాతృమరణమ్.

వా॥ పితృమరణాశౌచమధ్యే మాతృమరణే పితుర్దశాహాదూర్ధ్వం మాతుః పక్షిణీంకుర్యాత్ । పితున్న్యాసేదుర్మరణే వానపక్షిణీ, కింతుమాతృ మరణాదారభ్య పూర్ణమేవాశౌచంకుర్యాత్ ।

తా॥ తండ్రిమరణించిన సూతకముగలిగి యుండునపుడు తల్లిమరణము గలిగినయెడల మొదటిసూతకము తీరినవెనుక రెండవదానికి ౧౹ దినము సూతకము పట్టవలయు; తండ్రిసన్న్యాసియై మరణించినను దుర్మరణము నొందినను, సూతకము పట్టక మాతృమరణదినము మొదలు సంపూర్ణసూతకము పట్టవలయును.

వా॥ మాతృ మరణా శౌచమధ్యే పితృమరణేపితుః పూర్ణమేవాశౌ
చంకుర్యాత్ । అనుగమనేతు దినాంతరమరణేపి మాతుః పక్షి
ణీభవతి । ఏకచితారోహణేతు పిత్రాశౌచేనైవశుద్ధిః । అనుగమనం వినాద్వి
తీయాన్మాతృమరణే పక్షిణీ భవతి । సాచదశమ దినాత్ప్రాగేవపి
తుర్దశ మదినేమాతృ మరణేతు దినద్వయాధికంభవతి । అత్ర
పక్షిణీమధ్యే దినద్వయమధ్యేచ పితురేకాదశేహస్యైవస్వతంత్రై
కోద్దిష్టంకుర్యాత్ । కర్తుస్తాత్కాలికీ శుద్ధిరస్తి॥

తా॥ తల్లిమరణాశౌచము కలిగియుండినపుడు తండ్రిమరణము జరిగినయెడ మొదటిదానిని వదలి రెండవదానిని సంపూర్ణముగ నవలంబించి తండ్రికి క్రియలొనర్చినపిదప తల్లికి ౧½ దినము మారికముపట్టి క్రియలొనర్చవలయును; తల్లి యనుగమనముచేసి తండ్రితోగూడ మృతినొందినను ఇంకొకదినమున మృతినొందినను, ఈ ౧½ దినములుకూడ అక్కరలేదు. తండ్రిమూలముననే శుద్ధిగలుగును. పితృమరణమునందు గమనము చేయక తొమ్మిది దినముల లోపల ద్వితీయాగమనవలన తల్లిమృతినొందినయెడ తండ్రికిక్రియలొనర్చిన పిమ్మట తల్లికి ౧½ దినము మారికముపట్టి క్రియలొనర్పవలయును. తండ్రిపదియవదినమున నాడు తల్లిమరణించినయెడ, రెండుదినములు పట్టవలయును. మాతృ వియుక్తమై చెప్పిన రెండువిధములయందును తాత్కాలిక శుద్ధిగలదు గనుక తండ్రికి పదకొండవనాడే ఏకోద్దిష్టమును స్వతంత్రముగనే చేయవచ్చును.

వా॥ పితృ మరణా శౌచమధ్యే దేశాంతరగత మాతృమరణ శ్రవణే
మాతరికృత క్రియాయా ముభయోరాస్తంత్రేణశుద్ధిః । అకృతక్రి
యాయాంతు పితృదశాహాదూర్ధ్వంమాతుః పక్షిణీంకుర్యాత్ ।

తా॥ తండ్రి మరణాశౌచము కలిగియుండగాపుడు, పరదేశమునందు తల్లిమరణము జరిగినట్లు తెలిసి యాతల్లికి క్రతక్రియలు జరిగియుండినను, రెంటికిని తంత్రములవలన శుద్ధిగలుగును. తల్లికి క్రియలు కాకుండినయెడల తండ్రియొక్క పదిదినములు తీరినపిమ్మట తల్లికి ౧½ దినము మారికముపట్టవలయును.

వా॥ మాతృ మరణాశౌచమధ్యే దేశాంతరగత పితృమరణ శ్రవణే
శ్రవణప్రభృతి దశాహం పిత్రాశౌచంభవతి॥

తా॥ తల్లి మరణవార్తకాలము గతించి యుండువఱకు పరదేశమున నున్న పుత్రుఁడు మరణము జరిగినట్లు వినినయెడల నదిమొదలుకొని పదిదినములు తన్నిమిత్త మాశౌచము పట్టవలయును.

వా॥ దేశాంతరగత యోర్మాతాపిత్రోర్మరణే యుగపచ్ఛ్రుతే తం
త్రేణశుద్ధిః॥

తా॥ తల్లిదండ్రులు పరదేశమున నొకకాలంబున మరణించిరని వినినయెడల రెంటికిని తంత్రమువలన శుద్ధికలుగును.

వా॥ అతిక్రాంత వర్తమానయోస్సన్నిపాతే వర్తమానే నాతిక్రాం
తస్యశుద్ధిః। అతిక్రాంతస్య కాలాధిక్యే త్వతిక్రాంతేనైవ వర్త
మానస్యశుద్ధిః। ఏవం దాహాశౌచస్యాతిక్రాంతాశౌచేనైవవర్త
మానస్య శుద్ధిః। మాతృపితృవిషయేతు నాయంవిధిః। కింతుపూ
ర్వోక్త మేవపూర్ణమ్॥

తా॥ అతిక్రాంత వర్తమానాశౌచము లేకకాలంబున గలిగినయెడ దానిలో నధిక కాలముగలదాని ననుసరింపవలయును. దాహాశౌచము అతిక్రాంతము సంభవించిన యెడల వర్తమాన సూతకముపనిలేదు. తల్లిదండ్రుల విషయమైయట్లుగాక పూర్వోక్త ప్రకార మాచరింపవలయును.

దేశాంతర లక్షణమ్.

శ్లో॥ దేశాంతరం వదంత్యన్యే షష్టియోజన మాయతం
చత్వారింశ ద్వదంత్యన్యే త్రింశదన్యే తథైవచ॥

తా॥ దేశాంతరమనగా, అరువదియామడ దూరభూమి గలదని కొందరును, నలువదియని కొందరును, ముప్పదియని కొందరును చెప్పిరిగావున వీనిలో నెద్దైన గ్రహింపవచ్చును. (కొంచెము దూరము గలిగి మహానదులు పర్వతములు నడుమ నున్నను దేశాంతర మనిపించుకొనదు.

ఆత్మ బంధువుల వివరము.

శ్లో॥ ఆత్మపితృష్వసుః పుత్రా ఆత్మమాతృష్వసుస్సుతాః।
ఆత్మ మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా ఆత్మబాంధవాః॥

తా॥ మేనత్త పుత్రులు, పినతల్లి పెదతల్లుల పుత్రులు, మేనమామ కొడుకులు వీరు ఆత్మ బంధువులు.

పితృబంధువులు.

శ్లో॥ పితుఃపితృష్వసుః పుత్రాః పితుర్మాతృష్వసుస్సుతాః ।
పితుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయాః పితృబాంధవాః॥

తా॥ తండ్రియొక్క మేనత్త పుత్రులు, తండ్రిపినతల్లి పెదతల్లుల పుత్రులు తండ్రి మేనమామ కొడుకులు వీరు పితృబంధువులు.

మాతృబంధువులు.

శ్లో॥ మాతుఃపితృష్వసుఃపుత్రా మాతుర్మాతృష్వసుస్సుతాః ।
మాతుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా మాతృబాంధవాః ॥

తా॥ తల్లి మేనత్త పుత్రులు తల్లిపినతల్లి పెదతల్లుల పుత్రులు తల్లి మేనమామ కొడుకులు వీరు మాతృబంధువులు.

ఆశౌచాంతర కృత్యమ్.

వా॥ ఆశౌచాంతే సంగవేస్నాత్వా బ్రాహ్మణోఽహస్త్వాద్యా ముదకం స్పృష్ట్వాశుధ్యతి । క్షత్రియో వాహన మాయుధంవా స్పృష్ట్వాశుధ్యతి । వైశ్యః ప్రతోదం రశ్మీం వా శూద్రోయష్టిమితి॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక సంగవమందు స్నానముచేసి యుదకమును స్పృశించుటచే బ్రాహ్మణుడును, వాహనమును గాని ఆయుధమును గాని తాకుటచే క్షత్రియుడును, కోలను గాని త్రాడును గాని తాకుటచే వైశ్యుడును, కఱ్ఱను దాకుటచే శూద్రుడును పరిశుద్ధులగుదురు.

శ్లో॥ ఆశౌచాంతేతుసంప్రాప్తే గోమయాది విలేపనైః ।
గృహశుద్ధిర్విధాతవ్యా పుణ్యాహంచైవ వాచయేత్॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక గోమయాదులచే గృహమును శుద్ధిచేసి స్నానాదులచే పరిశుద్ధులై పుణ్యాహ వాచనమును జరిగింపవలయును.

పునర్దహన నిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ అమంత్రపూర్వం దగ్ధానా మంగవైకల్యకేపినాం ।
అతథావమృతానాంచ పునర్దాహో విధీయతే॥

తా॥ అయుక్తశ్రేణియగు దహనసంస్కారకర్మము జరగఁబడినవానికిని దహన సంస్కారమునుఁ గొన్నియధికములు దహనము గాకుండువానికిని తిరిగ దహన సంస్కారము చేయవలె ననిభావము.

స్మృత్యంతరే—

శ్లో॥ మంత్రైవ త్సంస్కృతిస్యాఽపి వ్యాసమాప్తోదకస్యతు ।
అర్వాగ్దశదినా దూర్ధ్వా పునర్దాహో విధీయతే॥

తా॥ మంత్రపూర్వకముగ దహనసంస్కారము జరగఁబడినను ఉదకదానాదికృత్యములు జరగకుండ చేసి దశాహములోఁ గాని దశాహానంతరమందుఁ గాని పునర్దహనసంస్కారక్రియ జరిగింపవలె నని భావము.

స్మృత్యంతరే—

శ్లో॥ దేశాంతరమృతానాంతు రాజభి ర్వా విషాదిభిః ।
తేషా మంగం పలాశాద్యైః కృత్వా దేహం పున ర్దహేత్॥

తా॥ దేశాంతరమందు మరణము నొందినవానియొక్కయు, రాజదండనచే మృతినొందినవానియొక్కయు విషాదులచే మరణము నొందినవానియొక్కయు శరీరమును పలాశాదులచే నిర్మించి పునర్దహన సంస్కారమును చేయవలెను.

పునర్దహనక్రియాయాం
జ్ఞాతీనా మాశౌచనిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ దశాహాంతః పునర్దాహే శేషా చ్ఛుద్ధి ర్నశౌచినాం ।
తదూర్ధ్వదహనే పూర్వ మాశౌచ స్యాత్త్రిరాత్రకం॥
ఆశ్వలాయనః—పాగ్నిహీనాంతు నైవ స్యా త్కృత్తు
స్వాన్య ద్గ్నిహీనోపిచ॥

తా॥ దశాహములోఁగాఁ బునర్దహనము జరగఁబడినచో దశాహశేషముచేతఁ బుత్త్రులకును జ్ఞాతులకును శుద్ధియనియు దశాహానంతరమందు దహనపూర్వ మాశౌచ మాచరింపనిజ్ఞాతులకు మూడుదినము లాశౌచము పూర్వ మాశౌచ మాచరించినజ్ఞాతులకు ఆశౌచము లేదనియు

అహితాగ్న్య నాహితాగ్ని మృతాశౌచమ్.

అంగిరాః—

శ్లో॥ అనగ్ని సుత ఉత్క్రాంతే స్యాద్గ్నే స్సంస్కారకర్మణః।
శుద్ధి స్సంచయనా దాహో త్స్మృతాహస్తు యథావిధి॥

తా॥ అనాహితాగ్ని మరణమునందు మరణదినము మొదలుకొనియు, అహితాగ్ని మరణమునందు దహనదినము మొదలుకొనియుఁ బుత్రులకును జ్ఞాతులకును పదిదినము లాశౌచము. అహితాగ్ని మరణమునందు దహనదినము మొదలుకొని శుద్ధిసంచయన దినములు గణన చేయవలయు ననియు, మృతతిథియందే ప్రత్యాబ్దికము జరిగింపవలయు ననియు, భావము.

జ్ఞాత్యాశౌచమధ్యే పతిభార్యా పుత్రాణాం మరణే.

శ్లో॥ జ్ఞాత్యాశౌచస్య మధ్యే తు స్వభార్యా మ్రియతే యది।
మరణాదిదశాహం స్యా న్న పూర్వేణ విశుధ్యతి॥

తా॥ జ్ఞాత్యాశౌచమునందు తనకుఁ దనభార్య పోయినయెడఁ దన్మరణము మొదలుకొని ౧౦ దినము లాశౌచము. పూర్వాశౌచముతో శుద్ధి కలుగదు.

౦చ—శ్లో॥ పత్యు ర్మృతౌ తు భార్యాయా ఏవమేవ విదేదఘం।
పుత్రస్య మరణేచాఽపి హ్యఘం పూర్వ వదీరితమ్॥

తా॥ పతిమరణమునకు భార్యకూడ నిట్లే యాచరింపవలయును. పుత్రమరణమునకుఁ గూడఁ బూర్వమువలెనే యాశౌచము. ఈమూఁడు విషయములలోఁ బూర్వగృహీతాశౌచముతోఁ బరిశుద్ధి కలుగదు.

గ్రామాశౌచమ్.

యావద్గ్రామస్య మధ్యే తు శవ స్తిష్ఠ త్యసంస్కృతః॥
తావద్గ్రామస్య చాశౌచం తదా హోమజపాదికమ్।
నిత్యం నైమిత్తికం వా ప్యధ్యయనాది వివర్జయేత్॥

[illegible]

[illegible] గ్రహణము [illegible] మొదలగు [illegible] వర్జ్యము. అభ్యుదయ [illegible] ప్రాయశ్చిత్తము [illegible] ధర్మ [illegible].

శ్లో॥ ఆబ్ధిబాన్తే వైశ్వదేవాద్యం యథావిధి సమాపయేత్ ।

అనగా ఆబ్దికమారంభించిన వైశ్వదేవాదులనుమాత్రము యథావిధిగా చేసి యే తీర్చవలయును.

సోదకుంభ ఉదకుంభాది విమరణము.

పిత్రాదులలో నెవరైనను సోదకుంభోదకుంభాదిమాసికములు జరుపవలసియుండెను. ఆ ప్రేతకు మరణము చేసిన తిథులను ప్రకారము పూర్ణమాసికము [illegible] ఇచ్చుట, అట్టి ప్రేతకు జరుపవలసిన శ్రాద్ధాదికము మాసికములలో గాని, లేక మాస దశమాసములలో గాని దినము అగ్నిక్రమించినప్పుడు శ్రాద్ధము జరుపవలయును అట్టివి ఆర్ద్రా-పునర్వసు-ఆశ్లేష-[illegible]-[illegible]-స్వాతి-అనూరాధ-జ్యేష్ఠ-మూల-[illegible] నక్షత్రములు-ఈనక్షత్రములు గాంచును, సోమ-బుధ-గురు-శుక్ర వారములు [illegible] ప్రశస్తములు, మున్ను నాందీముఖము చేసి ఇచ్చుట పాలుపడిన ప్రేతకు మంత్రపంక్తిము జరుపవలయును.

శ్రాద్ధ [illegible] యము.

ధర్మపత్ని భార్య [illegible] అయినప్పుడు [illegible] ప్రేతకు [illegible] దహనసంస్కారములు [illegible], ఆబ్దికములు [illegible] చేయవలయును. [illegible] జరిగినప్పుడు [illegible] అన్యశ్రాద్ధము [illegible] శ్రాద్ధములు జరుపవలెను. [illegible] ప్రత్యాబ్దికము సంభవించినప్పుడు కూడ అయినదినమందే జరుపవలయును మాతృప్రేత శ్రాద్ధ మధ్యమున పితాబ్దికము సంభవించినచో [illegible] దినమందే జరుపవలెను. ప్రేతకు జరుపవలసిన [illegible] మను అన్యశ్రాద్ధము చేసి ఇచ్చుట పిమ్మట పితాబ్దికశ్రాద్ధము చేసి పిమ్మట ప్రేతకొరకు చేయవలసిన పోదకశ్రాద్ధము చేయవలయును. పితృప్రేత శ్రాద్ధమధ్యమున మాతాబ్దికము వచ్చిన అన్యాదినపోదక శ్రాద్ధములు చేసి పితాబ్దికము పెట్టవలెను. విధవలైన భార్యలు పితృ మాతృ ప్రేత శ్రాద్ధములు [illegible] కలిసి యేకముగా చేసి పిమ్మట మాసికాది శ్రాద్ధములు వేరు వేరుగా జరుపవల యును. భార్యాద్వయములో అపుత్రవంతురాలైన భార్య మృతిజెందినచో [illegible]

[illegible]

[illegible] కంటె [illegible] చేయుటకెను. [illegible] కూడ [illegible]

[illegible] చేయుటకెను. [illegible]

[illegible] శాస్త్ర [illegible]

[illegible]

ఇతి [illegible]

సమాప్తః.

విజ్ఞప్తి

ఆర్యా,

[illegible]

[illegible]

[illegible] చేయుచున్నాను.

ఇట్లు

[illegible] శాస్త్రి

శ్లో॥ [illegible] ।

[illegible] శాస్త్రి [illegible] ॥

[illegible] ।

[illegible] శాస్త్రం [illegible] నామ ।

[illegible] ।

[illegible] మాదరాత్ ॥

సమాప్తోయం గ్రంథః.

—:o:—